
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

మామిడితోట నిండా పండు వెన్నెల పలచగా పరుచుకొంది. వెన్నెల ధారలలో తడుస్తూ విరగబూసిన మామిడిచెట్టు నానుకుని కూర్చుని వున్నాడు రఘురామయ్య. ఆ లేత మామిడి పూత వెదజల్లే కమ్మటి గాలిని పీలుస్తూ నిశ్శబ్దంగా నిట్టూర్చాడు. తనకీ ఈ చెట్లకీ వున్న అనుబంధం ఏనాటిది!

## బంధాలు

కె. ఎల్. శైలజ



తన చేతులతో నాటి, నీరుపోసి పెంచుకున్న ఈ చెట్లకీ, తనకూ ఎంత సామ్యం! వయోభారంతో వంగిపోయిన తనకి కొడుకులు దూరమైనా ఈ చెట్లే తోడూ నీడగా నిలిచాయి. రెక్కలొచ్చిన పక్షుల్లా తన కడుపున పుట్టిన పిల్లలు ఎగిరిపోయినట్లే రేప్పొద్దున వేరొకరి ఆకలి తీర్చడానికి తమ ఫలాలను ధారపోసి ఈ చెట్లు కూడ తనలాగే ఒంటరిగా మిగులుతాయి.

కొడుకుల చదువుకోసం వున్న ఆస్తినంతా తెగనమ్మినా తన ప్రాణప్రదమైన ఈ తోటను మాత్రం అతి కష్టంమీద నిలుపుకోగలిగాడు. అదే ఈరోజు తనకి జీవనాధారమై తన ప్రాణాన్ని నిలబెడుతోంది. అలా ఆలోచిస్తూనే గత స్మృతులలోకి జారిపోయాడు రఘురామయ్య.

• • •

తనకి పద్దెనిమిదో ఏటనే పెళ్ళయ్యింది. అదీ తన మేనమామ కూతురుతోనే. తమ అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా రెండేళ్ళ తేడాతో ఇద్దరు కొడుకులు పుట్టారు. తనకి మొదటి నుండీ ఆడపిల్లలంటే ఎంతో ఇష్టం. ఆడపిల్ల మహాలక్ష్మిలా ఇంట్లో తిరుగుతుంటే చూడాలని ఎంత కోరిక వున్నా, అనసూయకు రెండుసార్లూ కానుపు కష్టమవడంతో ఆ కోరికను మనసు నుండి బలవంతంగా చెరిపేసుకున్నాడు. ఎవరయితేనేంలే! రేపు కొడుకులు పెద్దయ్యి, పెళ్ళిళ్ళు చేసుకుంటే, ఆ వచ్చే కోడళ్ళు మాత్రం తన కూతుళ్ళలాంటి వాళ్ళు కాదా అని సరిపెట్టుకున్నాడు.

తనకి చదువు అంటే చాలా ఇష్టం. కానీ తన తండ్రి తన చిన్నతనంలోనే మరణించడంతో, పెద్ద



## నిజమే

''ఆ ఆనందరావు ఎప్పుడు చూసినా ఆనందంగానే ఉంటాడు. నిజంగా అది ఎంత గొప్ప విషయం?'' అన్నాడు అనంత్.

''నీ మొహం! అందులో గొప్పేముంది? చాలా మంది ఉండగలుగుతారు అలా?'' ఖండిస్తూ అన్నాడు వెంకట్.

''చాల్లే ఊరుకో ఆనందరావు పెళ్లయినవాడు.''

''ఈజిట్? పెళ్ళయినవాడా? అయితే నిజంగా అది గొప్ప విషయమే?'' మనస్ఫూర్తిగా అంగీకరించాడు వెంకట్.

## దృఢత్వం

ముసలి హీరోని అడిగాడు విలేకరి-

''ఈ వయసులో కూడా మీ పళ్లింత దృఢంగా ఉండడానికి కారణం?''

''నేనెల్లప్పుడూ మా ఆవిడ చేసిన మైసూర్‌పాక్‌నే తింటుంటాను'' తక్కున చెప్పాడు ముసలిహీరో.

## రిజల్ట్

''ఈ రోజు పెళ్లిచూపులకు వెళ్లొచ్చావుటగా? రిజల్ట్ ఏమిటి?'' తినేరావ్‌ని అడిగాడు తిమ్మారావ్.

''ఏముంది? ఎప్పట్లాగే ఇవ్వాళ కూడా టిఫిన్ ఖర్చు మిగిలింది'' సింపుల్‌గా చెప్పాడు తినేరావ్.

## పోనీలే

''మా అమ్మా నాన్నా మన పెళ్లికి ఒప్పుకోవట్లేదు. నేను వాళ్ళనెదిరించలేను. అయామ్ సారీ సుజా'' బాధగా అన్నాడు ప్రియుడు.

దానికి సదరు సుజాత తేలిగ్గా ఇలా అంది.

''పోన్లే రాజూ బాధపడకు. శ్రీనూ వాళ్ళ అమ్మానాన్నలు ఒప్పుకున్నారటలే...''

**-సుజీవన్** (వారాసిగూడ)


కొడుకుగా ఇంటి బాధ్యతలు భుజాన మోయవలసివచ్చి, తనకు కావలసిన విధంగా చదువుకోలేకపోయాడు. అందుకే తన కొడుకులయినా పెద్ద చదువులు చదివి మంచి ఉద్యోగాలు చేయాలని, తనలా చదువు లేకుండా మిగిలిపోకూడదని కష్టపడి వాళ్ళను చదివించాడు.

తన పెద్దకొడుకు మధు ఏడో తరగతిలో వుండగానే అనసూయ మరణించింది. ఏం జరిగిందో, ఎలా జరిగిందో తనకు తెలియదు. గుండెల్లో నొప్పి అంటూ విలవిల్లాడుతూ పడిపోగానే బండి కట్టించి దగ్గరలో వున్న పట్నానికి తీసుకువెళుతుండగా మధ్యలోనే ఆమె వూపిరి ఆగిపోయింది. తనకి లోకమంతా శూన్యంలా కనిపించింది. అయినా పిల్లలకోసం గుండె దిటవు చేసుకుని వాళ్ళకోసమే జీవించడం అలవాటు చేసుకున్నాడు.

అప్పుడే తనలో ఒక కోరిక అంకురించింది. తన పెద్దకొడుకుని ఎలాగైనా డాక్టరుని చేయాలని, తనవూరిలోనే ప్రాక్టీసు పెట్టించి కనీసం కొంతమందికైనా మేలు చేయాలని. తను ఆశించినట్లే కొడుకులిద్దరూ మంచి చదువులే చదువుతున్నారు.

పెద్దకొడుకు మధు డాక్టరై తిరిగి వచ్చినపుడు తన సంతోషం అంతా ఇంతా కాదు. మధు తనతో పాటు డాక్టరు చదివిన అమ్మాయినే ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. ఇద్దరూ కలిసి తమ గ్రామంలోనే ప్రాక్టీసుపెట్టి తన కళ్ళెదురుగానే వుంటూ తను పుట్టిన భూమికి, గ్రామ ప్రజలకూ న్యాయం చేయమని తను ప్రాధేయపడ్డరోజు తనకి బాగా గుర్తుంది.

''మధూ! చిన్నతనం నుండీ అన్నీ నీ ఇష్టప్రకారమే చేశాను. నువ్వు అడిగిందేదీ కాదనలేదు. నువ్వు ఎవరో అమ్మాయిని ప్రేమించానని చెప్పినపుడు కూడా నీ ఇష్టమే నా ఇష్టంగా భావించి కోడలిలోనే కూతురును చూసుకోవాలనుకున్నాను. కానీ నువ్వు ఫారిన్ ఛాన్స్ వచ్చిందని ఈ గడ్డను వదిలిపెట్టి వెళ్ళడం మాత్రం నేను సహించలేను. డబ్బు సంపాదన ఒక్కటే జీవితంలో ముఖ్యంకాదు.




మానవత్వం, మంచితనం ఇవే మనిషికి కావలసిన సుగుణాలు. నిన్ను చిన్నప్పటి నుండీ మధుబాబూ, మధుబాబూ అని ఎంతో ఆప్యాయతతో ఆదరించిన ఈ గ్రామ ప్రజలను చూడు. నువ్వు డాక్టరయ్యావని తెలియగానే మన మధుబాబు డాక్టరయ్యాడు, ఇక్కడే మన మధ్యే ప్రాక్టీసు పెట్టి మన కష్టాలు తీరుస్తాడు అని ఆనందంతో గంతులు వేసిన ఈ పిచ్చివాళ్ళ ముఖాలు ఒక్కసారి చూడు. మీ అమ్మ ఎలా చనిపోయిందో నువ్వు అప్పుడే మర్చిపోయావా? సమయానికి వైద్య సహాయం అందకే కదా మీ అమ్మ మనకు దూరమయింది. బాగా ఆలోచించు. నీ జీవితం చిన్నతనం నుండే వీళ్ళతో ముడిపడి వుంది. ఇప్పుడు ఒక్కసారిగా ఆ బంధాన్ని తెంచుకుని రెక్కలొచ్చాయి కదా అని ఎగిరిపోతాననడం ఏం న్యాయం చెప్పు?''

''నీదంతా ఒట్టి ఛాదస్తం నాన్నా! నువ్వు పుట్టి పెరిగిన తరువాత ఈ ఊరుని వదిలి వెళ్ళలేదు. కాబట్టి నీకు ఈ ఊరితో గట్టి అనుబంధం బలపడిపోయింది. కానీ ఎంతో భవిష్యత్తు ముందున్న మమ్మల్ని ఈ ఊళ్ళో బంధీలు కమ్మనడం ఏం భావ్యం? ఈ ఊళ్ళో వుంటే మాకేం ఒరుగుతుంది చెప్పు. అదే ఫారిన్‌లో అయితే కావలసినంత డబ్బు, సుఖాలు, పేరు ప్రతిష్టలు. అంతేగానీ మానవత్వం, ఆదర్శాలు అంటూ లేనిపోని భ్రమలకు పోయి నా జీవితాన్ని బలి చేసుకోలేను. నన్ను వదిలేయ్!

''అంతేనా మధూ! ఇదే నీ ఆఖరి నిర్ణయమా?''

''అవును నాన్నా! నాకు కావలసింది నా జీవితం. అంతేగానీ ఈ ఊళ్ళోవాళ్ళ జీవితాలు బాగుచేయడం కాదు. నీ ఆదర్శాల కోసం నన్ను నేను పణంగా పెట్టుకోలేను. నన్ను క్షమించు.''

మళ్ళీ మధు మాటలు వినే అదృష్టం తనకి కలగలేదు అప్పుడప్పుడూ వచ్చే ఉత్తరాల ద్వారా ఎక్కడో సుఖంగానే బ్రతుకుతున్నానన్న ఊహలు తప్ప.

నేటి యువతరం మిధ్యాభ్రమలతో, జీవితపు విలువలను తెలుసుకోలేక డబ్బు అనే చట్రంలో ఇరుక్కుపోయి అనురాగాలు, ఆత్మీయతలు మరిచిపోయి అదే జీవితమనుకొని భ్రమపడుతున్నారు. భావస్వేచ్ఛ కలవాళ్ళం అని చెప్పుకు తిరిగే నేటి యువత వాస్తవంలో ఆచరించేది కుహనా విలువలను, ఎరువు తెచ్చుకున్న భావాలను మాత్రమే. ఈ నిజాన్ని గ్రహించగలిగిననాడు ఎందరో మేధావులు తమ మాతృదేశాన్ని వదిలి పరాయి దేశాలకు వెళ్ళడం ఆగుతుంది. తన కన్నతల్లికే సేవ చేయలేనివాడు ఇక పరాయి దేశానికి మాత్రం ఏం చేస్తాడు?

తన రెండో కొడుకు కృష్ణ ఇంజనీరయ్యాడు. వాడికి తనకి నచ్చిన అమ్మాయినే ఇచ్చి పెళ్ళి చేసినా వాడినీ తను నిలుపుకోలేకపోయాడు. ఎక్కడో ఢిల్లీలో పెద్ద ఉద్యోగం సంపాదించి వాడూ వెళ్ళిపోయాడు. చివరికి తను మాత్రమే ఒంటరిగా మిగిలాడు. కృష్ణ తనని ఢిల్లీ రమ్మని ఎన్నిసార్లు రాసినా ఎప్పుడో ఒక్కసారి తప్ప తను వెళ్ళలేదు. తను

వాళ్ళ జీవితాలలో ఇమడలేకపోయాడు. తన జీవన విధానానికీ, అక్కడి వాతావరణానికీ ఎంత తేడా?

తను ప్రశాంతమైన పల్లెలో స్వేచ్ఛా జీవిలా బ్రతికే తను, అక్కడ పంజరంలో పక్షిలా వున్నాడా అని పించింది. కొంతమంది కోడళ్ళలాగా తన కోడలు తనను చిన్నచూపు చూసేదికాదు. తన అవసరాలన్నీ బాగానే చూసేది. కానీ కోడలిలో కూతుర్ని చూసుకుని మురిసిపోవాలనుకునే తనకి కోడలితో మాట్లాడటానికి ఎక్కువ అవకాశం దొరికేది కాదు. ఉదయం లేచిన దగ్గర నుండీ హడావిడిగా పనులు ముగించుకుని ఉద్యోగాలకి వెళ్ళడం, సాయంత్రం వచ్చాక ఏవో పార్టీలనీ, వేరే కార్యక్రమాలనీ బయటకు వెళ్ళడం, మళ్ళీ రాత్రికి తిరిగి రావడం. పిల్లలు స్కూలు నుండి వచ్చి ట్యూషన్‌కి వెళ్ళేవారు. వచ్చాక అన్నంతిని, కాసేపు టి.వి. చూసి పడుకుని నిద్రపోయేవారు. అంతా యాంత్రికత. మెషీన్లు వారికంటే నయమేమో అని పించేది తనకి.

లంకంత ఇంట్లో తను మాత్రం ఒంటరిగా మిగి లేవాడు. కొంతకాలానికి తన సున్నితమైన భావా లన్నీ మొద్దుబారిపోయి తను కూడ యంత్రంలా మారిపోతాడేమోనన్న భయంతో ఎక్కువకాలం అక్కడ వుండలేక తన గూటికే తను చేరుకు న్నాడు. అప్పట్నించి ఊళ్ళో లంకంత ఇల్లున్నా కూడ, మామిడితోటలోనే చిన్న కుటీరం వేసు కుని వుండసాగాడు.

• • •

తెల్లవారింది. కాలకృత్యాలు తీర్చుకుని రంగడు కోసం ఎదురుచూడసాగాడు రఘురామయ్య. రంగడు ఆ ఇంటి పాలేరు. నమ్మినబంటు. అతడి తండ్రి కూడ రఘురామయ్య దగ్గరే పనిచేసే వాడు. వారసత్వంగా తండ్రి పోయాక రంగడు అక్కడే పనికి కుదురుకున్నాడు. రఘురామ య్యకు అన్నిటిలో చేదోడు వాదోడుగా వుంటూ తల్లో నాలికలాగా మెలుగుతాడు.

ఒకవేళ రంగడికేమైనా జ్వరంగానీ తగిలిందా? రోజూ ఈపాటికల్లా వచ్చేసి పనిలో జొరబడే వాడు. బాబుగారూ, బాబుగారూ అంటూ చెప్పిన కబురు చెప్పకుండా ఊళ్ళో సంగతులన్నీ చెప్పుకొ చ్చేవాడు. అయినా పక్కనేగా వాడి గుడిసె. ఓసారి వెళ్ళి చూసొస్తే పోలా అనుకుంటూ బయలుదే రాడు. గుడిసె దగ్గరకు వెళ్ళేసరికి రంగడి గొంతు గట్టిగా వినబడుతోంది. వాడి కొడుకు అయిదేళ్ళ కృష్ణగాడి ఏడుపు కూడ దాంతో సమానంగా విన బడుతోంది. తన బిడ్డకు పేరు పెట్టమని తన దగ్గ రకు తీసుకువచ్చిన పసిబిడ్డకు తనే ఆ పేరు పెట్టాడు.

''రంగా! ఒరే రంగా!'' గట్టిగా పిలిచాడు రఘు రామయ్య.

''అయ్యగారూ, తవరా? ఏం బాబూ ఇలా వచ్చేరు? నేనొచ్చేవాణ్ణిగా! ఈ యెదవ పొద్దుటి నుండీ బంకలాగా తగులుకున్నాడు బాబూ! అందుకే ఆలీసమయిపోయింది.''

''ఏం లేదులేరా! ఒకవేళ నీకు ప్రాణం బాగోలేకే మోనని నేనే ఇటుగా వచ్చాను. అసలేమయిం దిరా?''

''ఏం సెప్పను బాబూ! ఈడు రోజా బడికెల్తా, బడికెల్తా అని నా పానాలు తోడేత్తన్నాడు బాబూ! ఏదో మారాజులు! మీ దయవల్ల కూటికీ, గుడ్డకీ లోటు లేకుండా గడిసిపోతంది. ఇంకా ఈడు సదువు, సదువు అంటే డబ్బేడనుండి తెచ్చేది బాబూ! అయినా మాలాంటోళ్ళకు సదువులెం దుకు సెప్పండి. అయ్యన్నీ డబ్బున్న మారాజులకి. ఏదో ఇలా కాయకట్టం సేసుకుంటూ బతికేత్తే అంతేసాలు.''

రఘురామయ్య గుండెల్లో గునపం దించినట్ట యింది. మనసులో అజ్ఞానపు పొరలు తొలగి కొత్త సత్యమేదో ఆవిష్కరించబడుతున్న భావన. తను ఇన్నాళ్ళూ ఎంత మూర్ఖంగా ఆలోచించాడు. ఎంత అజ్ఞానంతో బ్రతికాడు. ఎంత కాలాన్ని వృథా చేశాడు? ఇంతవరకూ తనకీ ఆలోచనే తట్టలేదే.


తనకు ఒక్క మధుబాబు దూరమయితేనేం. ఈ ప్రపంచంలో కొన్ని లక్షల మంది కృష్ణలున్నారు. వాళ్ళందరికీ తను మేలు చేయలేకపోయినా, కనీసం తన పరిధిలో తను చేయగలిగింది చేస్తే, తనవల్ల ఎవరైనా పైకొస్తే తన జీవితానికి అంతకన్నా సార్ధకత ఏవుంది? తను ఇన్నిరోజులూ, తను, తన పిల్లలు, తన జీవితం, తన ఒంటరితనం ఇదే పరిధిలో పరి భ్రమిస్తూ.. సంకుచితకు బానిసయ్యాడు. ఒక్క సారిగా కళ్ళెదురుగా కనిపించని విశ్వప్రేమతత్వ మేదో మెరిసినట్టయింది.

''రంగా! కృష్ణ చదువు గురించి నువ్వేం బాధపడ కురా. వాడికి చదువుకోవాలని ఆసక్తి వుంది. నాద గ్గర వ్యర్థంగా మూలుగుతున్న డబ్బు వుంది. అది చాలు. మిగతా విషయాలు నేను చూసుకుం టాను. డబ్బు గురించి నువ్వేం ఆలోచించకు. వాడెంత వరకు చదువుకుంటే అంతవరకూ చదివి స్తాను. అన్నీ నాకు వదిలెయ్.''

''బాబు గారూ...'' ఆశ్చర్యంలోంచి ఇంకా కోలుకోని రంగడి నలాగే వది లేసి తృప్తిగా వెనుది రిగాడు రఘురా మయ్య.

★

## మహానాటకం



మన ప్రజ్ఞా పాటవాలతో ఇటీవల కొందరు రికార్డు సృష్టిస్తున్నారు. బెంగుళూరులో కాలవైదరు అనే సంస్థ వుంది. ఆ సంస్థ ఈమధ్య ఓ రికార్డు సృష్టించింది. 'సారధ్య' అనే నాటకాన్ని 51 గంటల ఏడు నిముషాలు ప్రద ర్శించింది. ఈ నాటకం ఆగస్టు 15, 1999న ప్రారంభమై ఆగస్టు 17, 1999న ముగిసింది. మన వాళ్ళు ఇక్కడ రెండు గంటల నాటకం చూడ్డానికే అవసోపాలు పడతారు. మరి అంత పెద్ద నాటకాన్ని చూడ్డానికి వాళ్ళు ఏ అవస్థ పడలేదంటారా?

## ఫైన్! ఫైన్!

స్టాక్‌హోమ్‌లో ఓ పదేళ్ళ పాప వుంది. ఈమె అచ్చటి ప్రభుత్వానికి ఇప్పటికి 286 సార్లు ఫైను కట్టింది. ఎందుకంటారా? నిర్దేశించిన ప్రదేశంలో వాహనాలను నిలపనివారికి ప్రభుత్వం జుల్మానా విధి స్తుంది. అదిగో అటువంటి ఫైనే ఆ పాప కట్టింది. వాటి విలువ 44 వేల డాలర్లు. తొమ్మిదినెలల కాలంలో జరిగిన కార్యక్రమం ఇది. మరొక ఐదు సంవత్సరాల బాలిక 15 సార్లు పార్కింగ్ ఫైన్ కట్టింది. వాటి విలువ రెండువేల ఆరువందల డాలర్లు. ఆ పిల్లల తల్లిదండ్రులు ముక్కుతూ మూలుగుతూ ఫైన్లు చెల్లించారు. ఆ ప్రకారం చూస్తే మన పిల్లకాయలు చాలా నయం కదూ!

## మహా పెయింటింగ్

శరత్‌కుమార్ ఛటర్జీ ఓ చిత్రకారుడు. అతను ప్రపంచంలోనే అతిపొడవైన పెయింటింగ్‌ను చిత్రించి కలకత్తాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో ప్రదర్శించాడు. మహా పొడవైన ఆ పెయింటింగ్ సరాసరి గిన్నీస్ బుక్‌లోకి ఎక్కింది. శరత్‌కు మూడు రంగులూ, ఆరు కుంచెలతో శుభాకాం క్షలు చెబుదాం!

\- కొడిమెల

